

# వ్యవసాయ రంగ బిల్లులు వరమా? శాపమా?

## రైతుల కోసమా? కార్పొరేట్ల కోసమా?

కరోనా కల్లోలపు కాలంలోనూ ప్రభుత్వం ప్రయివేటు పెట్టుబడి సేవలు మానడం లేదు. ఆర్థికరంగంలో సంస్కరణల పేరిట అంతా ప్రయివేటు పెట్టుబడికి అప్పగించేందుకు సాగుతున్న ప్రయత్నాలు వ్యవసాయరంగాన్నీ వదిలిపెట్టడం లేదు. సోమవారం ప్రభుత్వం పార్లమెంట్‌లో వ్యవసాయరంగానికి సంబంధించి ప్రవేశపెట్టిన మూడు బిల్లులూ ఈ కోవలోనివే అని ప్రతిపక్షాలు, వ్యవసాయరంగ నిపుణులూ విశ్లేషిస్తున్నారు. తమ పంటలకు తగిన గిట్టుబాటు ధర పొందేందుకూ, ప్రయివేటు పెట్టుబడులు సమకూర్చు కునేందుకూ, తగిన సాంకేతికతను అందిపుచ్చుకునేందుకే ఈ బిల్లులని ప్రభుత్వం చెబుతున్నది. ఏది నిజం? ఏది అబద్ధం? అబద్ధానికి అందమైన వేషం వేసి నిజమే అన్నంతగా భ్రమింపజేసే ఏలికల చాణక్యం ముందు నిజమేదో అబద్ధమేదో తెల్చుకోవడం అతికష్టమైన పనిగా మారిపోయింది. అసలు నిజం జనం తెలుసుకునేసరికిఅబద్ధంతనపనితానుపూర్తిచేసుకుపోతున్నది.

ఈ కొత్తబిల్లులు ప్రవేశపెడుతూ ఏలినవారు చెప్పి మాటలు ఎంత తీయిగా ఉన్నాయో చూడండి. రైతులు తమ ఉత్పత్తులను దేశంలో ఎక్కడైనా, ఎవరికైనా తమకు ఇష్టం వచ్చిన ధరకు అమ్ముకోవచ్చట! ఆన్‌లైన్‌లోనూ అమ్ముకోవచ్చట!! ఇందుకోసం వారు మార్కెట్ రుసుము చెల్లించాల్సిన అవసరమే లేదట!!! రైతులు తమ ఉత్పత్తులను వ్యవసాయ మార్కెట్ యార్డుల్లోనే విక్రయించాలన్న నిబంధనలను తొలగిస్తూ తీసుకొచ్చిన "ద ఫార్మర్స్ ప్రొడ్యూస్ ట్రేడ్ అండ్ కామర్స్ (ప్రమోషన్ అండ్ ఫెసిలిటేషన్) బిల్లు" సారాంశమిది. వినడానికీ, చూడటానికీ ఎంతో బావుంది కదా..! గత 60ఏండ్లుగా ఉన్న నియంత్రణను ఎత్తివేస్తున్నాం. ఇక 'ఒకే దేశం.. ఒకే మార్కెట్" ఏ రైతు ఎక్కడికైనా వెళ్లి అమ్ముకోవచ్చు అంటోంది ప్రభుత్వం. కానీ అసలు నిజం ఏమిటి? నిజానికి ఇక్కడ ఎత్తివేసింది నియంత్రణను కాదు, రైతులకూ వినియోగదారులకూ 60ఏండ్లుగా ఉన్న రక్షణను. తెలంగాణలోని ఓ సాధారణ రైతు ధర బాగా వస్తుందని తన పంటను ఏ కలకత్తాలోనో, ఏ చెన్నైలోనో అమ్ముకోగలడా? తన పంటకు తను ధర నిర్ణయించగలడా? కానీ వ్యాపారి మాత్రం తెలంగాణలో తక్కువ ధరకు కొని కలకత్తాలోనో, కాశ్మీరులోనో కాదు, అవసరమైతే అమెరికాలో కూడా అధిక ధరకు అమ్ముకోగలడు. ఏనుగుకీ ఎలుకకూ ఒకే నియమం పెడితే ఎలుకకు న్యాయం జరుగుతుందా..? ఈ బిల్లు వ్యాపారులకే తప్ప రైతులకు ఉపయోగపడేది కాదనడానికి ఇంతకన్నా ఉదాహరణేం కావాలి. వ్యవసాయ మార్కెట్ వ్యవస్థనే ఎత్తేసి, రైతుకు కనీస మద్దతు ధర కల్పించే బాధ్యతల నుంచి కూడా ప్రభుత్వం తప్పుకోజూస్తోంది. వ్యవసాయ మార్కెట్ వ్యవస్థను నీరుగార్చడం వల్ల సమస్త రైతాంగమూ మార్కెట్ శక్తుల కోరల్లో చిక్కుకోవడమే కాదు, దీనిపైఆధారపడినలక్షలాదిమందికార్మికులు,ఉద్యోగులువీధినపడతారు.

ఇక రెండవ బిల్లు "ద ఫార్మర్స్ (ఎంపవర్‌మెంట్ అండ్ ప్రొటెక్షన్) అగ్రిమెంట్ ప్రైస్ అస్యూరెన్స్ అండ్ ఫామ్ సర్వీసెస్ బిల్లు". దీని ప్రకారం పంట వేయడానికి ముందే వ్యవసాయ ఉత్పత్తుల విషయమై వ్యాపారులతో రైతులు ఒప్పందాలు చేసుకోవచ్చు. అంటే రైతులు వ్యాపారులతో, వాణిజ్య కంపెనీలతో నేరుగా ఒప్పందం చేసుకోవాల్సి ఉంటుంది, ఆ ఒప్పందం ప్రకారం తమ పంటలను కూడా నేరుగా ఆ కంపెనీలకే అమ్ముకోవాల్సి ఉంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే రైతు తన పొలంలో తనే కూలీగా మారాలి. ఏ పంట వేయాలో, ఏ ధరకు అమ్మాలో కంపెనీయే నిర్ణయిస్తుంది. ఇది రైతులను కంపెనీలకు కట్టుబానిసలను చేయడమే తప్ప రైతుకు ప్రయోజనం చేకూర్చడం ఎలా అవుతుంది? రైతుకూ, కంపెనీకి ఈ ఒప్పందంలో ఏ తేడా వచ్చినా పరిష్కారానికి బోర్డు అధికారుల చుట్టూ తిరగాల్సి ఉంటుంది. అక్కడా పరిష్కారం కాకపోతే కోర్టులను ఆశ్రయించాలి. ఫీజులు చెల్లించి లాయర్లను పెట్టుకోగల స్థితి, అధికారులనూ న్యాయస్థానాలనూ ఒప్పించగలిగే

స్థితి రైతులకుంటుందా? అందుకే నూటికో కోటికో తప్ప అన్ని కేసులూ కంపెనీలే గెలుస్తాయనడంలో అతిశయోక్తి లేదు. కాబట్టి ఈ బిల్లుకార్పొరేటుకంపెనీలకేతప్పకర్షకులకుఉపయోగపడేదికానేకాదు. "రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా"కు సహకార బ్యాంకులపై సర్వాధికారాలనూ కట్టబెడుతూ తీసుకొచ్చిన "ద బ్యాంకింగ్ రెగ్యులేషన్ (అమెండ్‌మెంట్) బిల్లు" మూడవది. ఇది ఇప్పటికే సమాఖ్య వ్యవస్థను క్రమంగా తన గుప్పిట్లోకి తీసుకుంటున్న కేంద్రం చర్యల్లో మరో అడుగనే చెప్పాలి. సహకార బ్యాంకులన్నీ రాష్ట్రాల అజమాయిషీలో ఉంటాయి. వాటిని ఆర్బీఐ చేతుల్లో పెట్టడమంటే కేంద్రం పెత్తనం చేయడమే అవుతుంది. పైగా ఈ బిల్లు నిబంధనల ప్రకారం రైతులు కానివారు కూడా సహకార బ్యాంకుల్లో చేరవచ్చని చెప్పడం సహకార వ్యవస్థను రైతుల నుంచి కబ్జా చేయడమే..! కాబట్టి ఈబిల్లులు వ్యవసాయోద్ధరణకేనని ప్రభుత్వం చెప్పే మాటలు ఓ అందమైన అబద్ధం మాత్రమే. వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్ల చేతుల్లో పెట్టాలనేది అసలు నిజం. ఆత్మనిర్భర భారతమంటూ పేదల్ని మరింత పేదలుగా, దిక్కులేని వాళ్ళగా చేసే వాణిజ్య కుట్రలు యధేచ్ఛగా సాగుతున్న కాలంలో, వ్యవసాయాన్ని కూడా వదలని కుతంత్రాల్లో భాగమిది. ఈ నిజానిజాలను ప్రజలు గ్రహించనంతకాలం ఇవిలా సాగుతూనే ఉంటాయి. కానీ ఇప్పుడు పార్లమెంటు సాక్షిగా అన్నీ తెలిసిన మన పార్టీలూ వాటి ప్రతినిధులూ ఎలా స్పందిస్తారో వేచిచూడాలి...



# రైతుకు గిట్టుబాటేనా..? , ( సెప్టెంబరు 18 ఆంధ్రజ్యోతి)

**వ్యవసాయ రంగ బిల్లులు వరమా? శాపమా?**

**వ్యవసాయ రంగ కార్పొరేటీకరణకు మార్గమా?**

**మార్కెట్ కేంద్రాలు క్రమేణా అంతరిస్తాయా..?**

**ఆహార భద్రతను ఇవి దెబ్బతీస్తాయా..?**

**మధ్య దళారీ వ్యవస్థకు నిజంగా చెల్లుచీటీ పడేనా?**

విపక్షాల నిరసనలు, అనేక రాష్ట్రాల్లో రైతుల ఆందోళనల మధ్య మూడు వ్యవసాయరంగ బిల్లులను కేంద్రం మంగళ, గురువారాల్లో లోక్‌సభలో గట్టెక్కించింది. ఇక రాజ్యసభలో వీటి ఆమోదమూ లాంఛనప్రాయమే! దేశ వ్యవసాయ రంగంలో సమూల సంస్కరణలకు ఇవి నాంది అని, కొద్ది సంవత్సరాల్లోనే రైతు ఆదాయం రెట్టింపు అవుతుందని ప్రభుత్వం చెబుతోంది. కానీ ఈ బిల్లులు కార్పొరేట్లకు, బడా వ్యాపారులకు లాభం చేకూరుస్తాయని, రైతు వారి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడాల్సి వస్తుందని రాష్ట్రాలు అంటున్నాయి.

పంజాబ్, హరియాణా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్‌ల్లో రైతులు రోడ్డెక్కారు. ఆందోళన ఉధృతం చేస్తామంటున్నారు. బీజేపీకి దీర్ఘకాలంగా మిత్రపక్షంగా ఉన్న అకాలీదళ్ ఈ బిల్లులకు నిరసనగా కేబినెట్ నుంచి వైదొలగింది. బీజేపీతో తెగతెంపులు చేసుకునే యోచనలో ఉంది.

కనీస మద్దతు ధర వ్యవస్థను, వ్యవసాయ మార్కెట్‌లను ఈ బిల్లులు నిర్వీర్యం చేస్తాయని రాష్ట్రాలు, రైతు సంఘాలు నినదిస్తుంటే- ఎంఎస్‌పీ వ్యవస్థ కొనసాగుతుందని, ఏపీఎంసీలపై రాష్ట్రాలకున్న అధికారాలను ఇవి హరించవని వ్యవసాయ మంత్రి నరేంద్రసింగ్ తోమర్‌చెప్పారు. అసలు ఈ బిల్లుల్లో ఏముంది? వాటిపై ఉన్న అభ్యంతరాలేంటి..?



## 1. వ్యవసాయ మార్కెట్ బిల్లు

దీనికే రైతు ఉత్పత్తుల వ్యాపారం (ప్రోత్సాహం-వెసులుబాటు) బిల్లు అని పేరు.

### ముఖ్యాంశాలు..

పండించిన పంటను రైతులు రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కేంద్రాల్లోనే (ఏపీఎంసీల్లోనే) అమ్మనవసరం లేదు. దేశంలో ఎక్కడైనా అమ్ముకోవచ్చు. ఇందుకు రైతుల నుంచి ఛార్జీలూ వసూలు చెయ్యరు.

మార్కెటింగ్, రవాణా ఖర్చులను తగ్గించి రైతు ఉత్పత్తులు మంచి ధర పొందేట్లు చేయడం.

అధిక దిగుబడి ఉంటే ఆ సరుకు లేనిచోట్ల అమ్ముకోవచ్చు. ఎలక్ట్రానిక్ ట్రేడింగ్‌కు వెసులుబాట్లు

### అభ్యంతరాలివీ...

ఏపీఎంసీల అవసరం ఉండదు కనుక రైతులు రారు. ఫలితంగా రాష్ట్రాలు మార్కెట్ ఫీజు వసూలు చేయలేవు. ఇది భారీ ఆదాయ నష్టం.

మండీల నుంచి ఉత్పత్తులు బయట విక్రయానికి పోతే అక్కడ ఉండే వేలాది మంది కమిషన్ ఏజెంట్లు రోడ్డున పడతారు.

కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)-ఆధారిత సేకరణ వ్యవస్థ క్రమేణా రద్దవుతుంది

ఏపీఎంసీల్లో ఈ-నామ్ అనే ఎలక్ట్రానిక్ ట్రేడింగ్ పద్ధతి ఉంది. ఇది ఏపీఎంసీలు ఉంటేనే ఉపయోగం.ఇవి లేనపుడు ఈ-నామ్ను రద్దయిపోతుంది.

## 2. కాంట్రాక్ట్ ఫార్మింగ్ బిల్లు

దీనికే ధరవరలపై హామీ- వ్యవసాయ సేవలు, రైతుకు అధికారం-రక్షణ బిల్లు అని పేరు.

**అంశాలు...**

రైతులు వ్యవసాయరంగ వ్యాపారం చేసే సంస్థలు, బడా రిటైలర్లు, టోకు వ్యాపారులు, ఎగుమతిదారులతో ధర విషయమై ముందస్తుగా అంటే పంట రావడానికి, వేయడానికి ముందే ఓ ఒప్పందానికి రావడానికి వీలు.

దేశంలో 86 శాతం మంది రైతులు చిన్న, సన్నకారు రైతులే. ఐదు హెక్టార్లలోపు పొలం ఉన్న వారు కాంట్రాక్టు కుదుర్చుకోవచ్చు.

మార్కెట్ ఎప్పుడెలా ఉంటుందోననే భయం ఇక రైతుకుండదు. పెద్ద వ్యాపారులకు వెళ్లిపోతుంది.

మార్కెటింగ్‌ఖర్చు తగ్గి, ఆదాయంపెరుగుతుంది.

దళారీ వ్యవస్థ లేకుండా రైతులు తమకు నచ్చిన ధరకు కాంట్రాక్టు కుదుర్చుకోవచ్చు.

వివాదాలు నెలకొంటే దానికి పకడ్బందీ వ్యవస్థ ఏర్పాటు. నిర్దిష్ట కాలావధిలోగా పరిష్కారం.

**అభ్యంతరాలు..**

రైతులు తమకు కావాల్సిన రేటు పొందలేరు. రిటైలర్లదే పైచేయి అవుతుంది.

బడా వ్యాపారులు, టోకు వ్యాపారులు చెప్పినదే నడుస్తుంది. రైతు వాదించలేడు. లాభపడలేడు

చిన్న, సన్నకారు రైతులతో ఒప్పందాలకు బడా సంస్థలు, టోకు వ్యాపారులు సుముఖత చూపరు. సాంకేతికత వినియోగంలో కార్పొరేట్లదే పైచేయి అవుతుంది.



## ౩. అత్యవసర సరుకుల బిల్లు

**అంశాలు..**

- పప్పు ధాన్యాలు, తృణధాన్యాలు, నూనెగింజలు, ఉల్లి, బంగాళాదుంపలు మొదలైనవి అత్యవసరసరుకుల జాబితా నుంచితొలగింపు. యుద్ధం లాంటి అసాధారణ పరిస్థితుల్లో తప్ప ఈ సరుకుల నిల్వపై ఉన్న పరిమితులు ఎత్తివేత. వ్యవసాయ రంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి అవకాశం.
- వ్యాపారంలో ప్రైవేటు పెట్టుబడిదారుల మితిమీరిన జోక్యం నివారణకు వీలు. కోల్డ్ స్టోరేజీలు, ఆధునిక ఆహార సరఫరా వ్యవస్థల ఏర్పాటు లాంటి మౌలిక సౌకర్యాల్లో పెట్టుబడులకు వీలు. రైతులు, వినియోగదారులిద్దరికీ ఉపయుక్తమయ్యేలా ధరల స్థిరీకరణ. మార్కెటింగ్‌లో పోటీతత్వం పెంచే అవకాశం. ఉత్పత్తులు ఎక్కువగా వృథా కాకుండా చూడవచ్చు

**అభ్యంతరాలు..**

అసాధారణ పరిస్థితుల్ల సమయంలో ధరవరలు పెరిగిపోవచ్చు. పెద్ద కంపెనీలు భారీగా నిల్వ చేసుకునేందుకు వీలు... తద్వారా అవి రైతులను తమ టర్మ్స్‌కు అనుగుణంగా శాసిస్తాయి. రైతులు తగిన ధర పొందలేరు. ఈ మధ్యే ప్రభుత్వం ఉల్లి ఎగుమతిని నిషేధించింది. అలాంటి పరిస్థితుల్లో ఈ నిబంధనలు వర్తిస్తాయా, వర్తిస్తే ఏ మేరకు... అన్నవి శేష ప్రశ్నలు. మొత్తం మీద రైతు నష్టపోతాడన్నది వ్యవసాయరంగ నిపుణుల మాట.

**నిపుణులు చెప్పేదిదీ...**

**౧ అతి పెద్ద భయాలు:** వ్యవసాయ రంగ నిపుణుల అభిప్రాయం ప్రకారం... ఈ బిల్లుల వల్ల కనీస మద్దతు ధర (ఎంఎస్పీ), వ్యవసాయ మార్కెట్ యార్డుల విధానం అంతమైపోతాయన్నది అతిపెద్ద భయం. ఉదాహరణకు పంజాబ్‌లో దాదాపు 12 లక్షల వ్యవసాయ కుటుంబాలున్నాయి. 28,000 మంది రిజిస్టర్డ్ కమిషన్ ఏజెంట్లున్నారు. వ్యవసాయ కేంద్రాల ద్వారానే ఎఫ్‌సీఐ లాంటి సంస్థలు ఎక్కువ సేకరణ జరుపుతాయి. ఇపుడు రైతు ఎక్కడైనా అమ్ముకోవచ్చు ... అన్న విధానం వల్ల ఎఫ్‌సీఐకి సేకరణ తగ్గుతుంది. ఒక్కో కమిషన్ ఏజెంటుకూ 2.5 శాతం కమిషన్ వస్తుంది. అది కాస్తా పోతుంది. ఇది కాక- మండీ ఫీజు కూడా పోతుంది.

**౨ సమాఖ్య వ్యవస్థకు దెబ్బ..?** వ్యవసాయం, మార్కెట్లన్నవి రాష్ట్ర జాబితాలో ఉన్న అంశాలు (14, 28). తాజా బిల్లుల ద్వారా రాష్ట్రాల హక్కులపై కేంద్ర పెత్తనం మొదలవుతుంది. ఇది రాజ్యాంగంలో పేర్కొన్న సహకార సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని విపక్షాల వాదన. అయితే కేంద్రం దీన్ని తిరస్కరిస్తోంది.

**ఏ ఎంఎస్పీ వ్యవస్థ అంతరిస్తుందా..?** ఓ సంస్థ అధ్యయనం ప్రకారం.... వ్యవసాయ మార్కెట్ కేంద్రాలనేవి అటు కొనుగోలుదారుల-విక్రయదారుల మధ్య సమతూకం సాధించి రైతుకు తగిన గిట్టుబాటు ధర కల్పించేవి. బయ్యర్లకు, కమిషన్ ఏజెంట్లకు, ప్రైవేటు సంస్థలకు లైసెన్సులిచ్చి, వారినుంచి తగిన రీతిలో మార్కెట్ ఫీజు వసూలు చేసి అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించడం వీటి బాధ్యత. తాజా బిల్లులతో ఈ ఏపీఎంసీల గుత్తాధిపత్యం పోతుంది. ఇది కనీస మద్దతు ధర ప్రకారం నిర్దిష్టంగా సరుకు కొనే వ్యవస్థను దెబ్బతీసి క్రమేణా రద్దయ్యేట్లు చేస్తుంది. ఏపీఎంసీల్లో లోటుపాట్లుంటే సవరించాలే కానీ.. ఇలా నిర్వీర్యం చేయడం సరికాదని నిపుణులు అంటున్నారు.

**కార్పొరేట్లు ధరలను శాసిస్తాయా?** ధరల హామీ బిల్లు బయటకు చెప్పేది రైతులు దోపిడీకి గురికాకుండా అడ్డుకోవడమని! కానీ ధరవరలెంత. ఎలా ఉండాలన్న దానికి సంబంధించి బిల్లులో ఎలాంటి ప్రతిపాదనలూ లేవు. ఇది ప్రైవేటు సంస్థలకు, కార్పొరేట్లకు అపరిమిత స్వేచ్ఛనిస్తుంది. వారు తమకు నచ్చినట్లు ధరలను నిర్దేశించి రైతు శ్రమను దోచుకోవడానికి ఉపకరిస్తుంది.

**కాంట్రాక్ట్ ఫార్మింగ్ మంచిదా..?** కాంట్రాక్ట్ ఫార్మింగ్ అనేది దేశ రైతులకు కొత్తేం కాదు. కొన్ని ఆహార ధాన్యాల విషయంలో అక్కడక్కడా అనధికారికంగానూ, చెరకు, కోళ్ల పరిశ్రమల్లాంటి వాటిలో అధికారికంగానూ సాగుతున్నదే. ఈ బిల్లు ద్వారా దీన్ని క్రమబద్ధీకరించడం వల్ల అసంఘటిత వ్యవసాయ రంగం ఇబ్బందుల్లో పడవచ్చు. ప్రైవేటు, కార్పొరేట్లను ఎదుర్కొనడానికి వనరుల లేమి రైతును ఇబ్బంది పరచవచ్చు.

# వ్యవసాయం, మార్కెట్లను రక్షించుకుందాం

మోడీ ప్రభుత్వం వ్యవసాయం, మార్కెట్లను కూడా దేశ విదేశీ కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు సిద్ధమైంది . వ్యవసాయం మీద**60**శాతం మంది ఆధారపడినప్పటికీ **100**శాతం ప్రజలపై ప్రభావం చూపుతుంది . కనీసం పార్లమెంటులో ..అటువంటి వ్యవసాయంలో తీవ్రమైన సవరణలు చేస్తున్న మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలపై వేటు .ఏకపక్షంగా మూడు ఆదేశాలు జారీ చేసింది .రాష్ట్రాలతో మాట్లాడలేదు .చర్చించలేదు వేసి కార్మికులనుకార్పొరేట్లకు కాట్టుబానిసలుగా చేసే సవరణలు చేస్తున్నది.

**కాంట్రాక్టువ్యవసాయంముప్పే**

రైతులు, వ్యవసాయ కార్మికులు పంట పండిస్తున్నారువారు పండించింది రైలు ., లారీ రవాణా కార్మికులు ప్రజల వద్దకు చేర్చుతున్నారుఎరువులు ., పురుగు మందులు తయారు చేసే కార్మికులు, రైలు, లారీ, ట్రాక్టర్

ఉత్పత్తి చేసే కార్మికులు పంటకు పరోక్షంగా సహకరిస్తున్నారుపంటను ఎత్తి దించి ప్రజల దగ్గరకు .
నాగలి .చేర్చడంలో ముఠా కార్మికులు తమ వంతు పాత్ర నిర్వహిస్తున్నారు, నక్కు, బండి, తట్ట, బుట్ట
తదితర పరికరాలు చేసిన వత్తిదారులు తమ వంతు తోడ్పడు తున్నారురై .తులు, వ్యవసాయ కార్మికులు,
కౌలురైతులు, కార్మికులు, వత్తిదారుల సమిష్టి కషి వలనే పంట పండించి ప్రధాని మొదలు దేశ ప్రజలందరికి
తిండి పెడుతున్నారుఇపుడు మోడీ దేశవిదేశీ కార్పొరేట్ల పక్షాన నిలబడి కార్మికులు ., కర్షకులు,
వత్తిదారులు, సమస్త దేశ ప్రజలకు ముప్పు తెస్తున్నారు.

**ఉత్పత్తికంపెనీ...మార్కెట్..పరం...**

కాంట్రాక్టు వ్యవసాయం వలనపంటపై రైతుకు హక్కు ...రైతు తన భూమిలో కష్టపడి పండించినా ...
.కంపెనీతో చేసుకున్న ఒప్పందం ప్రకారం పండిన పంట అంతా కంపెనీకి ఇచ్చేయాలి కార్పొరేట్ .ఉండదు
దీని వలన పంటంతా కార్పొరేట్లకు చేరిపోతుందిమోడీ ఆర్డినెన్సు వలన రైతు దేశంలో ఎక్కడైనా పంట .
ఇంకెక్కడ .యార్డులో అమ్ముకోగలడు రైతు ఇంటి దగ్గర లేదా సమీప మార్కెట్ .అమ్ముకోవచ్చు
అమ్మగలడు? రైతుకు ఎక్కడైనా అమ్ముకునే స్వేచ్ఛ పేరుతో కార్పొరేట్లు దేశమంతా పండిన పంటను
ఎత్తుకుపోయే అవకాశం మోడీ ఇచ్చారుమోడీ . ప్రభుత్వం ఇపుడు **30** శాతం పంట మాత్రమే కొంటున్నది .
ముందు ముందు కార్పొరేట్లు .మొత్తం కార్పొరేట్ల కైవశం చేస్తున్నది మార్కెట్ .ఇక ముందు అదీ కొనదు
ఎప్పటికైనా భూమి .కౌలు రైతు ఉనికే ప్రశ్నార్థకం అవుతుంది .ఎంత ఇస్తే రైతు అంత పుచ్చుకోవలసిందే
పంపిణీ జరిగి తనకు భూమివస్తుందని ఆశించిన భూమి లేని ప్రజలు, వ్యవసాయ కార్మికుల ఆశ దీనితో
కలగానే మిగిలిపోతుంది.

**ఇకధరలువారేనిర్ణయిస్తారు**

మరో ఆర్డినెన్సు సరుకు నిల్వపై గరిష్ట పరిమితి ఎత్తివేసిందిధరలపై .ఇక ఎంతైనా నిల్వ చేయవచ్చు .
నియంత్రణ మినహాయింపు ఇవ్వడంతో నిత్యావసర సరుకుల ధరలు కార్పొరేట్ ఇష్టమేపంటంతా .
రైతు వద్ద పంట కొనే ధర .నిత్యావసర మార్కెట్టూ వాళ్లదే .కార్పొరేట్లదే, వినిమయదార్లకు నిత్యావసరాలు
అమ్మే ధర రెండూ నిర్ణయించే శక్తి కార్పొరేట్లకు మోడీ కట్టబెట్టారుకత్రిమ కరువు సష్టించి నిత్యావసరాలు .
ఇక .ఎంతకైనా కార్పొరేట్లు అమ్ముకోవచ్చువారు దోచుకున్నంత దోచుకోవడమేఔదార్యంపై కార్పొరేట్ .

ఆధారపడి పంట పండించిన రైతు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, వత్తిదారులు, సమస్త దేశ శ్రమజీవులు బతకాల్సిన దుస్థితికి మోడీ నెట్టేశారు.

**లాభాలేప్రధానం**

కార్పొరేట్లకు దేశం మీద ప్రేమ, అభిమానం వంటి సెంటిమెంట్లు ఉండవుజాతీయ దురహంకారం రెచ్చకొట్టేది . ప్రజలను చౌకగా దొరికే చైనా సరుకులు కొనొద్దని ప్రచారం .లాభం కోసమే తప్ప దేశం కోసం కాదు .వాళ్ళు మాత్రం ముడిసరుకులు అదే చైనా నుండి చౌకగా దిగుమతి చేసుకుంటున్నారు .చేస్తున్నారు అందుకు ఎంతటి దారుణాలకైనా తెగబడత .వాళ్లకు లాభమే ముఖ్యంారుకరోనా వైద్యానికి సంబంధించి . వారి అమానుషత్వం అర్థమైంది కదా? అన్నింటా వారు ఇలాగే వుంటారుఇతర దేశాల్లో ఏ పంటకు ఎక్కువ . మన ప్రజలను పస్తులు పెట్టి విదేశాలకు ఆహార ఉత్పత్తులు .ధర వస్తే రైతుతో అదే పంట వేయిస్తారు పాలకులు భూమిని వాణిజ్ బ్రిటిష్ .ఎగుమతి చేస్తారుయ పంటలకు తరలించిన ఫలితంగాతిండి గింజలు ... మోడీ .లేక లక్షల మంది భారతీయులు ఆకలితో మరణించిన చరిత్ర మనకు తెలుసు, బిజేపి విధానాలు తిరిగి అదే గతి పట్టిస్తాయి.ఆ పరిస్థితి రాకుండా ముందే జాగ్రత్త పడాలి .

**కార్మిక,పౌరహక్కులపైదాడి**

పెట్టుబడిదార్ల దోపిడీ, దౌర్జన్యం నుండి తనను తాను రక్షించుకు నేందుకు కార్మిక వర్గం **200**ఏళ్లపాటు పోరాడిప్రాణత్యాగాలు చేసి మరీ ఉద్యోగ భద్రత ..., సంఘ నిర్మాణం, జీతభత్యాలు తదితర కార్మిక హక్కులను సాధించుకుందిమోడీ ప్రభుత్వం ఇప్పుడు వాటిని తొలగించి కార్మికులను దేశ విదేశీ కార్పొరేట్లకు కట్టు . బానిసలుగా మార్చే చట్ట సవరణలు చేస్తున్నదిమరోవైపు కార్మికులు ., రైతులు, దళితులు, గిరిజనులు, సంచార జాతులు తదితరుల హక్కుల కోసం నిలిచే కమ్యూనిస్టులు, మానవ హక్కుల కార్యకర్తలపై బ్రిటిష్ పాలకులు తయారు చేసి, ఉపయోగించిన 'దేశద్రోహ' చట్టాన్ని బనాయించి అక్రమ కేసులు పెట్టి జైళ్లలోకి నెడుతున్నదికష్టజీవుల ఐక్యతను దెబ్బ .ప్రజల పక్షాన నిలబడేవారు లేకుండా కుట్రలు చేస్తున్నది . తీసేందుకు'విభజించి పాలించు' కుట్రలు చేస్తున్నదిహిందూ ముస్లింల మధ్య మత ఘర్షణలను . అన్నదమ్ముల వలే మెలి .సష్టిస్తున్నదిగే ప్రజల్లో కులతత్వం ప్రకోపింపచేసి అనైక్యత కలుగచేస్తున్నది . ఆర్థికంగా కనీస సహకారం .మోడీ ప్రభుత్వం కరోనా మహమ్మారిని కట్టడి చేసి ప్రజలను రక్షించలేదు

.విధించి వలస కార్మికులను రోడ్డు మీద పడేసింది డౌన్అర్ధాంతరంగా లాక్ .చేయలేదు

కరోనా వలన ప్రజలు కదిలి పోరాడలేని సమయం ఇదేనని భావించిన మోడీ ప్రభుత్వం మొత్తం దేశ వ్యవసాయం, మార్కెట్‌ను సైతం విదేశీ కార్పొరేట్ కంపెనీలకు అప్పజెబుతున్నదికార్మికులు ., కర్షకులపై మోడీ ప్రభుత్వం చేస్తున్న దాడికార్పొరేట్లు ధరలు పెంచి ప్రజలందరి రక్తం .వారికే పరిమితం కాదు... కనుక ముం .తాగేస్తారుదే మేల్కొని భూమిపై రైతు ఆధిపత్యం, కార్మిక హక్కులు, ప్రజలకు ఆహార భద్రత, మార్కెట్లు, ధరలపై ప్రభుత్వ నియంత్రణను కాపాడుకోవాలిమోడీ విధానాలు తిప్పికొట్టేందుకు రైతు ., కౌలు రైతు, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆందోళనను ప్రజలంతా బలపర్చాలి.

**- ఎం కృష్ణమూర్తి .**Prajasakti On: Thursday,September 3,2020

## *25న భారత బంద్ – బిజెపి భజన పార్టీల్లో భయం భయం!*

ఎం కోటేశ్వరరావు

---

ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం మీద ఉన్న భ్రమలను పోగొట్టటంలో ఇప్పటి వరకు ప్రతిపక్షాలకు సాధ్యం కాలేదని చెప్పుకొనేందుకు సంకోచించాల్సిన అవసరం లేదు. జనంలో కిక్కు అలా ఉన్నపుడు ఒక్కోసారి సాధ్యం కాదు మరి. గతంలో ఇందిరా గాంధీ మీద కూడా జనం ఈగవాలనిచ్చే వారు కాదు. ఈనెల 25న భారత బంద్‌కు పిలుపు ఇవ్వటం ద్వారా రైతు సంఘాలు మట్టి పిసుక్కునే రైతును మోడీ గురించి ఆలోచింప చేస్తున్నాయి. అకాలీ దళ్ మంత్రి హరసిమ్రత్ కౌర్ నరేంద్రమోడీ కొలువు నుంచి తప్పుకుంటూ చేసిన రాజీనామా మోడీ మీద మరులుకొన్న వారిని ఒక్క కుదుపు కుదిపింది. దీనర్ధం ఇప్పటికిప్పుడు ఏదో జరిగిపోతుందని కాదు. సంస్కరణలు, రైతాంగాన్ని ఆదుకొనే పేరుతో నరేంద్రమోడీ సర్కార్ ముందుకు తెస్తున్న ముప్పు గురించి గ్రామీణ భారతంలో తీవ్ర మధనానికి ఈ పరిణామం తోడ్పడుతుంది. ఈ రోజు కావాల్సింది అదే. పొలాలు పదునెక్కితేనే పంటలకు అదును, సాగు సాధ్యం. రైతాంగ ఉద్యమాలకు అదే వర్తిస్తుంది. తమ పంటలకు మిత్ర పురుగులేవో శత్రుకీటకాలేవో తెలుసుకోగలిగిన రైతాంగం తమకు మేలు-కీడు చేసే వారిని, విధానాలను గుర్తించలేరా ?

పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో రైతాంగం కరోనాను కూడా లెక్కచేయకుండా వీధుల్లోకి వచ్చి నిరసన తెలుపుతున్నారు. దాన్ని లెక్కచేయకుండా నాకెదురేముంది అన్నట్లు పార్లమెంట్‌లో నరేంద్రమోడీ రైతాంగానికి నష్టం-కార్పొరేట్లకు ఇష్టమైన వ్యవసాయ సంబంధిత బిల్లులను ఆమోదింపచేసుకున్నారు. మేమూ సంగతేమిటో తేల్చుకుంటామని రైతులు చెబుతున్నారు.

రైతువ్యతిరేకమైన చర్యలను తాము ఆమోదించలేమని చెబుతూ పంజాబ్ శిరోమణి అకాలీదళ్(ఎస్ఏడి) పార్టీకి చెందిన మంత్రి హరసిమ్రాత్ కౌర్ బాదల్ గురువారం నాడు రాజీనామా చేయటం, దాన్ని శుక్రవారం నాడు రాష్ట్రపతి ఆమోదించటం వెంటవెంటనే జరిగిపోయాయి. రాజ్యసభలో ముగ్గురు, లోక్‌సభలో ఇద్దరు సభ్యులున్న ఈ పార్టీ మంత్రి వర్గం నుంచి తప్పుకుంది తప్ప ఎన్‌డిఏ నుంచి బయటకు వచ్చినట్లు ఇది రాస్తున్న సమయానికి ప్రకటించలేదు. తాము పదవి వీడినా కేంద్ర ప్రభుత్వానికి మద్దతు కొనసాగిస్తూనే రైతాంగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తామని అకాలీదళ్ నేత, లోక్‌సభ ఎంపీ అయిన సుఖవీందర్ సింగ్ ప్రకటించారు. మాజీ ముఖ్యమంత్రి ప్రకాష్ సింగ్ బాదల్ కుమారుడే సుఖవీర్, ఆయన భార్యే హరసిమ్రాత్ కౌర్. స్థానిక వత్తిళ్ల కారణంగానే ఆమె రాజీనామా చేశారు తప్ప తమ రైతాంగ

విధానాలు కాదని బిజెపి ప్రకటించి సమస్య తీవ్రతను మభ్యపెట్టేందుకు, ఆందోళన చేస్తున్న రైతాంగాన్ని అవమానించేందుకు ప్రయత్నించింది. ఈ పూర్వరంగంలో ఆ పార్టీని తమ కూటమిలో ఉంచుకొని బిజెపి బావుకొనేదేమీ ఉండదు, అలాగే కొనసాగి అవమానాల పాలుకావటం తప్ప అకాలీదళ్ పొందే లబ్ధి ఏమీ ఉండదు. ఈ నెల 25న భారత బంద్‌కు రైతు సంఘాలు పిలుపు నిచ్చినందున ఏ రాష్ట్ర ప్రభుత్వం, ఏ పార్టీ దాని పట్ల ఎలాంటి వైఖరి తీసుకుంటాయన్నది యావత్ ప్రజానీకం కన్నార్పకుండా చూడనుంది.

అకాలీ మంత్రి రాజీనామాకు ముందు జరిగిన పరిణామాలు ఆసక్తికరంగా, చిత్తశుద్ధిని ప్రశ్నించేవిగా ఉన్నాయి. అకాలీదళ్ అగ్రనేత అయిన 92 ఏండ్ల ప్రకాష్ సింగ్ బాదల్ నివాసం ముందు రైతులు నిరసన తెలిపారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వ్యవసాయ బిల్లులను అంతకు ముందు కేంద్రం ఆర్డినెన్స్‌ల ద్వారా తెచ్చింది. అవి రైతులకు మేలు చేకూర్చేవి అంటూ ప్రకాష్ సింగ్ బాదల్ సెప్టెంబరు మూడవ తేదీన ఒక వీడియో ద్వారా పంజాబ్ పౌరులకు తన అభిప్రాయాన్ని వెల్లడించారు. అవి రైతులకు హాని చేస్తాయంటూ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్‌సింగ్ రైతాంగాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. బాదల్ ప్రకటనకు నిరసగా మూడు రోజులు వరుసగా రైతులు ఆయన నివాసం ఎదుట నిరసన తెలిపారు.ఈ నేపధ్యంలో తాము కేంద్రం నుంచి రాజీనామా చేయటం తప్ప మరొక మార్గం లేదని దళ్ రైతు విభాగనేత సికిందర్ సింగ్ మల్కా ప్రకటించారు. బిల్లులను వ్యతిరేకించాలని దళ్ విప్ జారీ చేసింది. చర్చలో బిల్లులకు వ్యతిరేకంగా ఆ పార్టీ సభ్యులు ప్రసంగించారు. గురువారం నాడు మంత్రి రాజీనామా ప్రకటన వెలువడింది. తాను ఒక రైతుబిడ్డ, సోదరిగా పదవి నుంచి తప్పుకుంటున్నట్లు సామాజిక మాధ్యమంలో ప్రకటించారు.

అంతర్గతంగా అకాలీ దళ్ నాయకత్వం ఏ విధంగా భావించినప్పటికీ రైతాంగంలో తలెత్తిన భయాందోళనలను రాజకీయంగా తమను మరింతగా దూరం చేస్తాయని భయపడిందన్నది స్పష్టం. ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డులకు వెలుపల వ్యవసాయ ఉత్పత్తుల క్రయ విక్రయాలకు ప్రభుత్వ బిల్లు అవకాశం కల్పిస్తుంది. ఇది తమకు నష్టదాయకమని రైతులు భావిస్తున్నారు. వ్యాపారులు దేశంలో ఎక్కడైనా ఎలక్ట్రానిక్ పద్ధతుల్లో పంటలను కొనుగోలు చేయవచ్చు.రైతులు అమ్ముకోవచ్చు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశిత మార్కెట్ల వెలుపల జరిగి క్రయ, విక్రయాలపై మార్కెట్ ఫీజు, లెవీ, సెస్‌ల వంటివి విధించేవి.కార్పొరేట్లకు అనుకూలంగా తాజా బిల్లుతో వాటిని రద్దు చేశారు.

నిత్యావసరకుల చట్టానికి చేసిన సవరణల ప్రకారం కొన్ని ఉత్పత్తులను నిత్యావసర లేదా అత్యవసర వస్తువులుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించవచ్చు. వాటి ఉత్పత్తి, సరఫరా, పంపిణీ, వాణిజ్యాలను క్రమబద్దీకరించటం లేదా నిషేధించవచ్చు. యుద్ధం, కరవు, అసాధారణంగా ధరల పెరుగుదల, ప్రకృతి వైపరీత్యాల సమయంలో మాత్రమే కొన్ని ఆహార వస్తువులు, ఉత్పత్తుల సరఫరాలను ప్రభుత్వం నియంత్రిస్తుంది. ధరలు గణనీయంగా పెరిగినపుడు మాత్రమే వ్యవసాయ ఉత్పత్తుల నిల్వల పరిమాణాలపై ఆంక్షలను ప్రకటించాల్సి ఉంది.తోటల ఉత్పత్తుల ధరలు వందశాతం, ఆహార వస్తువు ధరలు 50శాతం పెరిగినపుడు వ్యాపారుల నిల్వలపై పరిమితులు విధిస్తారు. ధరల పెరుగుదలను నిర్ధారించేందుకు గడచిన పన్నెండునెలల్లో ఉన్న ధరలు లేదా గడచిన ఐదు సంవత్సరాలలో ఉన్న ధరల సగటు తీసుకొని ఏది తక్కువైతే దాన్ని పరిగణనలోకి తీసుకొంటారు. ఉదాహరణకు ఉల్లిధర ఒక నెలలో కిలో 15 నుంచి 40 రూపాయలకు పెరిగిందనుకుందాం. అప్పుడు ఆంక్షలు విధించాలంటే పన్నెండు నెలల సగటు చూసినపుడు 30, ఐదేండ్ల సగటు లెక్కించినపుడు 40 రూపాయలు ఉంటే 30 రూపాయల మీద వందశాతం అంటే 60 రూపాయలకు పెరిగినపుడు, ఇదే విధంగా ఆహార వస్తువుల ధరల పెరుగుదల కూడా అలాగే ఉంటే 30 రూపాయల మీద యాభైశాతం అంటే 45 రూపాయలకు పెరిగినపుడు మాత్రమే వ్యాపారుల నిల్వల మీద ఆంక్షలు విధిస్తారు. లేనట్లయితే అపరిమితంగా నిల్వలు చేసుకోవచ్చు. వినియోగదారుల జేబులు కొల్లగొట్టవచ్చు.

రైతుల సాధికార మరియు రక్షిత బిల్లు పేరుతో తెచ్చిన దానిలో రైతులు మరియు వ్యాపారుల మధ్య ఒప్పందం( కాంట్రాక్టు ) కుదుర్చుకోవచ్చు. దాని ప్రకారం అంగీకరించిన మేరకు రైతులకు వ్యాపారులు ధరలు చెల్లించాలి, వ్యాపారులకు రైతులు నాణ్యమైన ఉత్పత్తులను అందించాలి. ఇక్కడే మతలబు ఉంది. నాణ్యతను నిర్ణయించేది వ్యాపారులుగానే ఉంటున్నారు తప్ప రైతుల చేతుల్లో ఏమీ ఉండదు. ఆ పేరుతో ధరల్లో కోత విధిస్తే చేసేదేమీ ఉండదు. ఇప్పుడు మార్కెట్ యార్డుల్లోనే నాణ్యత లేదనే పేరుతో వ్యాపారులు ధరలను

తగ్గిస్తున్న విషయం తెలిసిందే. రేపు కాంట్రాక్టు వ్యవసాయంలో వ్యాపారులు అదే పని చేస్తే రైతులకు చెప్పుకొనే దిక్కు కూడా ఉండదు. ఈ బిల్లులు చట్ట రూపం దాల్చి అమల్లోకి వస్తే భవిష్యత్ సాగు అవసరాలకు అనువుగా ఉంటాయని వ్యవసాయంలో మరిన్ని పెట్టుబడులు వచ్చేందుకు దోహదం చేస్తాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. " బిల్లులు చట్టాలైన తరువాత పోటీ పెరుగుతుంది మరియు ప్రయివేటు పెట్టుబడులు గ్రామాలకు చేరతాయి. వ్యవసాయ ప్రాథమిక సదుపాయాలు సమకూరుతాయి, నూతన వ్యవసాయ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహిస్తాయి. ఈ సంస్కరణల ద్వారా తమ వ్యవసాయం లాభసాటిగా మారేందుకు రైతులు బడా వ్యాపారులు, ఎగుమతిదార్లతో సంబంధాలను నెలకొల్పుకోవచ్చు, ఆదాయాన్ని పెంచుకోవచ్చు " అని కేంద్ర వ్యవసాయ మంత్రి తోమర్ చెప్పారు. ఇవన్నీ రైతాంగాన్ని మభ్యపెట్టేవే తప్ప మరొకటి కాదు.

పంజాబ్ రాజకీయాలను చూసినపుడు బిజెపి, నరేంద్రమోడీ పలుకుబడి అక్కడ పని చేయలేదు. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ గెలిచింది, అదే విధంగా లోక్‌సభ ఎన్నికల్లోనూ ఎక్కువ సీట్లు తెచ్చుకుంది. ఒక నాడు తిరుగులేని ప్రాంతీయ పార్టీగా ఉన్న అకాలీదళ్ నేడు ఒక చిన్న శక్తిగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికలలో మూడో స్థానానికి పడిపోయింది. రైతులు ముఖ్యంగా సిక్కు జాట్ల పార్టీగా ఉన్నది కాస్తా రైతుల్లో తన పట్టును కోల్పోయింది. కేంద్రం పైన చెప్పిన వ్యవసాయ ఆర్డినెన్స్‌లు జారీ చేసిన తరువాత గత మూడు నెలలుగా వాటిని సమర్ధించేందుకు అకాలీదళ్ నానా పాట్లు పడింది. దేశంలో కరోనా వైరస్ నిరోధంలో వైఫల్యం, ఆర్థిక రంగంలో రికార్డు స్థాయిలో దిగజారుడు, ఆర్డినెన్సులకు వ్యతిరేకంగా ప్రారంభమైన రైతాంగ ఆందోళనలు చూసిన తరువాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పరువు నిలవాలంటే వాటిని వ్యతిరేకించటం తప్ప మరొక మార్గం లేదనే అంచనాకు వచ్చినట్లు కనిపిస్తోంది. లాభసాటిగా ఉంటుంది అనుకుంటే ఎన్‌డిఏ నుంచి బయటకు వచ్చినా ఆశ్చర్యం లేదు.

దేశంలో ఎక్కడా లేని విధంగా పంజాబ్ రైతులు వీధుల్లోకి రావటానికి కారణాలు ఏమిటన్నది అసక్తి కరం. ఒప్పంద వ్యవసాయం అన్నది గత అకాలీ-బిజెపి ప్రభుత్వ హయాంలో 2013లోనే ప్రవేశపెట్టారు తప్ప దాని అమలు గురించి రైతాంగాన్ని వత్తిడి చేయలేదు. నరేంద్రమోడీ సర్కార్ తీరుతెన్నులు చూసిన తరువాత ఒప్పంద వ్యవసాయాన్ని బలవంతంగా చేయిస్తారనే భయం రైతాంగంలో తలెత్తినట్లు వార్తలు వచ్చాయి.

ఆర్డినెన్స్‌లను రద్దు చేయాలని కోరుతూ పంజాబ్ అసెంబ్లీ ఆగస్టు 28న ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి పరిణామం చోటు చేసుకోలేదు. గత రెండు వారాలుగా వివిధ రైతు సంఘాలు ఆందోళనలు ప్రారంభించాయి.వాటిని ఖాతరు చేయకుండా కేంద్రం ఆర్డినెన్స్‌ల స్థానంలో బిల్లులను ప్రతిపాదించి పార్లమెంట్‌లో ఆమోదింపచేయించుకుంది.లోక్‌సభలో ఆమోదం పొందిన తరువాత అకాలీ మంత్రి రాజీనామా చేశారు. తాము కూడా బిల్లులకు వ్యతిరేకంగా ఓటువేస్తామని ఆమ్ ఆద్మీ ప్రకటించటంతో అకాలీల మీద వత్తిడి పెరిగింది. రాజీనామాతో తాము రైతుల కోసం పదవులను త్యాగం చేశామని చెప్పుకొనేందుకు అకాలీలు వెంటనే పావులు కదిపినట్లుగా భావిస్తున్నారు. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో 117 స్థానాలున్న అసెంబ్లీలో కాంగ్రెస్‌కు 77, ఆమ్‌ఆద్మీకి 20, అకాలీ- బిజెపి కూటమికి 18 మాత్రమే వచ్చాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో 13 స్థానాలకు గాను అకాలీ, బిజెపి రెండేసి సీట్లు మాత్రమే గెలిచాయి. అకాలీ పార్టీ నుంచి ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న బిజెపి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమకు సగం సీట్లు కావాలని ఇప్పటి నుంచే పావులు కదుపుతోంది. బాదల్ కుటుంబం కారణంగానే తాము కూడా ఓటమి పాలైనట్లు భావిస్తోంది. అందువలన కూడా రాజీనామా అస్త్రం ప్రయోగించారా అన్న సందేహాలు కలుగుతున్నాయి.

కేంద్ర ప్రభుత్వం నుంచి అకాలీ మంత్రి రాజీనామా ఎన్‌డిఏలోని ఇతర చిన్న పార్టీలకు, విడిగా ఉంటూ బిజెపికి మద్దతు ఇస్తున్న ప్రాంతీయ పార్టీలకు నిస్సందేహంగా ఒక కుదుపు వంటిదే. భారత బందుకు మద్దతు ఇవ్వాలా లేదా అన్న పరీక్ష ఆ పార్టీల ముందుకు రానుంది. ఆర్ధిక వ్యవస్థ, ఉపాధి గురించి ఆందోళనకరమైన వార్తలు వస్తున్నాయి. మరోవైపు నరేంద్రమోడీ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోంది. జిఎస్‌టి నష్టపరిహారాన్ని చెల్లించకుండా తప్పించుకొనేందుకు దేవుడి మీద నెట్టిన తీరు తెలిసిందే. రాబోయే రోజుల్లో ఇలాగే ఎంతకైనా తెగించే అవకాశాలున్నట్లు ప్రాంతీయ పార్టీలు భావిస్తున్నాయి.

ఉచిత వ్యవసాయ విద్యుత్‌కు మంగళం పాడే విద్యుత్ సంస్కరణల బిల్లుకు వ్యతిరేకంగా తెలంగాణా అసెంబ్లీ తీర్మానం చేయటం ప్రాంతీయ పార్టీల్లో నెలకొన్న భయాలను వెల్లడిస్తోంది. కానీ అదే పార్టీ వ్యవసాయ సంస్కరణల గురించి ఎలాంటి తీర్మానం చేయలేదు. తీవ్రమైన అవినీతి కేసుల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని వైసిపి సర్కార్ ఏ వైఖరి తీసుకుంటే ఎలాంటి పర్యవసానాలు ఉంటాయో అనే గుంజాటనలో ఉంది. జిఎస్‌టి బకాయిలపై దేవుడి లీల అన్న కేంద్ర వైఖరిని వ్యతిరేకిస్తున్న రాష్ట్రాలతో కలిసేందుకు ముందుకు రాలేదు. మరోవైపున విద్యుత్ సంస్కరణల్లో భాగంగా కేంద్రం విధించిన షరతులను అమలు చేసేందుకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు మీటర్లు బిగించాలని నిర్ణయించింది. 2004 ఎన్నికల్లో బిజెపితో కలసి భంగపడిన తెలుగుదేశం2014లో లబ్ది పొందింది. వైసిపి దాడులు, కేసులను ఎదుర్కొనేందుకు బిజెపితో సఖ్యతకు ప్రయత్నించినా తాజా విద్యుత్, వ్యవసాయ సంస్కరణల పర్యవసానాల గురించి పునరాలోచనలో పడటం ఖాయం. ఇదే విధంగా తమిళనాడులోని అన్నాడిఎంకె, ఇతర రాష్ట్రాల్లోని బిజెపి భజన పార్టీలు కూడా ఆర్థిక రంగంలో నరేంద్రమోడీ అనుసరించే విధానాలు, ఆర్థిక వ్యవస్థ కోలుకొనే తీరు, వ్యవసాయ, విద్యుత్ సంస్కరణలు వాటి పర్యవసానాలు, అకాలీ పార్టీ పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తున్నాయి. ఏ గట్టునుండాలో తేల్చుకొనేందుకు పరిణామాలు తొందర పెడుతున్నాయి.

# ఇలాగేనా రైతుకు భరోసా?

## కేంద్రం తాజా బిల్లులపై అసంతృప్తి

స్థిరాదాయాలు లేక వరస నష్టాలతో సేద్యం నుంచి వైదొలగుతున్న రైతుల సంఖ్య దేశంలో ఏటికేడు పెరుగుతోంది. ఈ తరుణంలో వ్యవసాయం పట్ల రైతుల్లో భరోసా పెంచాల్సిన ప్రభుత్వాలు, సంక్షేమ పథకాలతో ఆశలు రేపుతున్నాయే తప్ప- సమగ్ర సాగు సంస్కరణలకు తెరతీయడం లేదు. తాజాగా కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లులతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని చెబుతోంది. క్షేత్రస్థాయి పరిస్థితులను అర్థం చేసుకుని రైతుల కష్టాలకు చెల్లుచీటీ రాయకుండా వ్యాపారులు, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే ధోరణిపై రైతుసంఘాలు భగ్గుమంటున్నాయి.

## కల్లాల్లోనే విక్రయాలు

రైతు శ్రేయం కోసమంటూ జూన్‌లో తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌లకు చట్టబద్ధత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో మూడు బిల్లులు ప్రవేశపెట్టింది. వీటిలో మొదటిది- రైతు తన పంటను దేశంలో ఎక్కడైనా అమ్ముకునే స్వేచ్ఛ. రెండోది- వ్యాపారులతో చేసుకునే ముందస్తు ఒప్పందాలకు చట్టబద్ధత. మూడోది- నిత్యావసరాలైన చిరు, పప్పు ధాన్యాలు, నూనెగింజల నిల్వలపై ఆంక్షలు తొలగించడం. దేశంలో ఎక్కడైనా పంట విక్రయ స్వేచ్ఛ రైతులకు దక్కుతుందని ప్రభుత్వం చెబుతోంది. తెచ్చిన అప్పు తీర్చేందుకు కల్లాల్లోనే పంట అమ్ముకునే దుస్థితిలో ఉన్న

86శాతం చిన్న, సన్నకారు రైతులు, ఇతర రాష్ట్రాలకు తీసుకెళ్లి అమ్ముకునే సావకాశం ఉంటుందా? యార్డులకు సరకు తీసుకెళ్లే రైతుల్ని - సిండికేట్‌గా ఏర్పడి సరైన ధర రానీయకుండా వ్యాపారులు మోసగిస్తున్నారు. నియంత్రిత విపణుల్లోనే వారిపై చర్యలు తీసుకోని యంత్రాంగం, దేశంలో ప్రైవేట్ వ్యాపారుల్ని అదుపు చేయగలుగుతుందా? తెలంగాణ పత్తి మార్కెట్లలో ఈ తరహా దోపిడిని ఏటా చూస్తున్నాం. వ్యాపారుల మోసాలు, వారిని నియంత్రించలేని మార్కెట్ అధికారుల తీరుపై రైతులు ఆందోళనలు నిర్వహించి మద్దతు ధరల కోసం పాలకులపై ఒత్తిడి తెచ్చి సాధించుకున్న సంఘటనలూ చూశాం. మార్కెట్‌ఫీజు చెల్లించకుండా రైతులు దేశంలో ఎక్కడైనా పంట విక్రయించుకునే స్వేచ్ఛ కల్పిస్తే యార్డులకు ఆదాయం లేక అవి మూతపడతాయి. స్వేచ్ఛా విపణిలో రైతుల పేరు చెప్పి దేశమంతా విక్రయించుకునే అవకాశం వారికి ఏర్పడుతుంది. అంతిమంగా ప్రభుత్వ చర్యల వల్ల లాభపడేది వ్యాపారులే అన్నది స్పష్టమవుతోంది. ఈ ఏడాది కనీసం క్వింటాకు రూ.2,000 ధర వస్తుందని ఆశించిన రబీ మొక్కజొన్నకు నేడు రూ.1.300 కూడా దక్కడం లేదు. ఈ దశలో మార్కెట్ జోక్యం ద్వారా అధికధర పెట్టి కొనాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వేచ్ఛగా దేశంలో ఎక్కడైనా అమ్ముకొమ్మని చెప్పి రైతుల్ని వారి మానాన వదిలేస్తే అది మేలు ఎలా అవుతుంది? పోనీ వీరంతా పంటను మంచి ధర కోసం దేశంలో ఇతరచోట్ల విక్రయించే ప్రయత్నం చేశారనే అనుకుందాం- ఎకరా రెండెకరాలున్న రైతు తన ఉత్పత్తిని అంత దూరం తరలించేందుకయ్యే వ్యయప్రయాసలు, అక్కడి మార్కెట్ మోసాలు ప్రభుత్వాలకు తెలియనివి కావు.

రెండో బిల్లును పరిశీలిస్తే, కొన్న విత్తనాలు నాసిరకాలని తేలితే కంపెనీల నుంచి పరిహారమైనా ఇప్పించలేని దుస్థితి ప్రభుత్వాలది. కొన్ని రకాల విత్తనాలను రైతులకు ఇచ్చి సాగు చేయించి పంటను తామే కొనుగోలు చేస్తామంటూ రైతులతో చేసుకునే ఒప్పందాలు సైతం ఈ బిల్లు పరిధిలోకి వస్తాయి. గతంలో మాంజియం, జాఫ్రా, టేకు చెట్లు, అలోవీరా, దూలగొండి, పామారోజా, సఫేద్‌ముస్లి సహా పలు రకాల ఔషధ, సుగంధ మొక్కలను సాగు చేస్తే లక్షల్లో లాభాలొస్తాయని రైతుల్ని నమ్మించి విత్తనాలు అమ్మేసుకుని మొహం చాటేసిన కంపెనీలను ఏమీ చేయలేకపోవడం తెలిసిందే. అలాంటి ఒప్పందాలకు చట్టబద్ధత కల్పించడం ద్వారా కంపెనీల మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చు కానీ ఇది పరోక్షంగా ఒప్పంద సేద్యాన్ని చట్టబద్ధం చేయడానికే దారితీస్తుందని దేశవ్యాప్తంగా రైతుసంఘాలు ఆరోపిస్తున్నాయి. దేశంలో ఒప్పంద వ్యవసాయం విస్తరిస్తే సేద్యం కార్పొరేట్‌శక్తుల చేతుల్లోకి వెళ్లి బడుగు రైతులు కూలీలుగా మారాల్సి వస్తుందన్న భయాలను అవి వ్యక్తీకరిస్తున్నాయి. వ్యాపారులు, కంపెనీలతో రైతులు కుదుర్చుకునే ఒప్పందాలకు వ్యవసాయశాఖ బాధ్యత లేకపోవడం బిల్లులో పెద్ద లోపం. గుజరాత్‌లో ఆలుగడ్డ

రైతులపై పెప్సీ సంస్థ పెట్టిన కేసులు ప్రస్తావనార్హం. ఇక మూడోది, నిత్యావసర వస్తువుల చట్టసవరణకు సంబంధించినది. యుద్ధం వంటి ప్రత్యేక పరిస్థితులు, అసాధారణంగా ధరలు పెరగడం వంటి సందర్భాల్లో తప్ప చిరు ధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు, పండ్లు, కూరగాయలు సహా పలు నిత్యావసర వస్తువుల నిల్వ, సరఫరాపై ఎలాంటి నియంత్రణలూ ఉండబోవన్నది నిత్యావసర సరకుల చట్టసవరణ ప్రధానోద్దేశం. అయితే వీటిని భారీయెత్తున నిల్వ చేయడం ద్వారా రైతుల కంటే వ్యవసాయ వ్యాపార సంస్థలు మాత్రమే లాభపడతాయి. కాయకష్టాన్ని కల్లాల్లోనే అమ్ముకుంటున్న బడుగు రైతుల నిస్సహాయతను ఆహారశుద్ధి కంపెనీలు, వ్యాపారులు ఉపయోగించుకుని రైతుల నుంచి ఉత్పత్తుల్ని కొనేసి పెద్దయెత్తున నిల్వ చేసుకునే సావకాశం ఈ బిల్లు వల్ల వస్తుంది. ఫలితంగా ధర తక్కువ ఉన్నప్పుడు రైతుల నుంచి కొనేసి ఈ బిల్లు ద్వారా లభించిన స్వేచ్ఛతో అపరిమితంగా నిల్వలు ఉంచి, ధరలు పెర ిగిన కాలంలో వ్యాపారులు లాభపడతారు. దేశంలో చిల్లర మార్కెట్ సంస్థలకు ఇదెంతో ప్రయోజనం కల్పించబోతోందన్నది సుస్పష్టం!

## ప్రభుత్వమే కొనాలి...

రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న లక్ష్యాన్ని అందుకునేందుకు కేంద్రప్రభుత్వం చేపట్టిన ఈ చర్యలు ఏ విధంగానూ తోడ్పడలేవు. వ్యాపారులు, కార్పొరేట్ల ఆదాయాన్ని మాత్రం పదింతలు చేస్తాయన్నది నిష్ఠుర సత్యం. నిజానికి రైతుకు మేలు చేయాలంటే లాభసాటి ధర ఇస్తే చాలు. ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి ధర చెల్లించాలన్న డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి. కనీస మద్దతు ధర 22 రకాలకే కాకుండా దేశంలో పండించే అన్ని పంటలకు కేంద్రం ప్రకటించి అంతకు తక్కువగా నమోదు అయితే మార్కెట్‌జోక్యం చేసుకుని రైతులు నష్టపోకుండా చూడాలి. పంట ఉత్పత్తుల్ని స్థానికంగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి లేదా మహిళా సంఘాలకు అప్పగించాలి. ఉత్పత్తులవారీగా ఆహారశుద్ధి రంగాన్ని ప్రోత్సహించి రైతులతో ఒప్పందాల విషయంలో ప్రభుత్వ యంత్రాంగం మధ్యవర్తిగా నిలవాలి. రైతుకు లాభసాటి ధరలు, స్థిరాదాయాలు అందించేలా ఆహారశుద్ధి రంగాన్ని విస్తరించాలి. రైతుల్ని సొంతకాళ్లపై నిలబెట్టే ఇలాంటి చర్యలు చేపట్టకుండా వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు మేలుచేకూర్చే నిర్ణయాలతో రైతు కష్టాన్ని వారికి దోచిపెట్టేసి ఓట్ల కోసం పీఎం కిసాన్ లాంటి పథకాలతో అన్నదాతల్ని ఆదుకుంటామంటే- అంతకంటే ఆత్మవంచన మరొకటి ఉండబోదు!

- అమర్నేని హరికృష్ణ (ఈనాడు 19-9-20)

## ఏపీలో కలెక్టరేట్‌ల వద్ద ధర్నా



విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : వ్యవసా యానికి తీవ్ర నష్టం కలిగించే వ్యవసాయ బిల్లులను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆలిండియా కిసాన్ సంఘర్ష్ కో ఆర్డినేషన్ కమిటీ మోడీ సర్కారును డిమాండు చేసింది. ఈ బిల్లులకు నిరసనగా ఈనెల 25న కలెక్టరేట్ల ముందు ఆందోళనలు చేయాలని రైతులకు పిలుపునిచ్చింది. రైతుల పాలిట శాపంగా పరిణమించే వ్యవసాయ బిల్లులు తీసుకొచ్చిన మోడీ ప్రభుత్వంపై ఆలిండియా కిసాన్ సంఘర్ష్ కో ఆర్డినేషన్ కమిటీ నాయకులు మండిపడ్డారు. రాజ్యసభలో బిల్లులను అడ్డుకోవాలని ఎంపీలకు విజ్ఞప్తి చేశారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీమంత్రి, రైతు నాయకులు వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఎన్‌డీఏ భాగస్వామి శిరోమణి అకాలీదళ్ నేత హర్‌సిమ్రత్ కౌర్ మంత్రి పదవికి రాజీనామా చేసిన విషయాన్ని గుర్తుచేశారు. రైతుల ప్రయోజనాల కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని పంజాబ్ చెప్పిందని, అయినా ఈ బిల్లులకు వైఎస్ఆర్‌సీపీ, టీడీపీలు మద్దతు తెలపడం దురదృష్టకరమని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసమే ఆ రెండు పార్టీలు రైతు ప్రయోజనాలను పణంగా పెట్టాయని ఆరోపించారు. రైతు ప్రయోజనాల పేరుతో ప్రధాని మోడీ అన్నదాతలను దగా చేస్తున్నారని మండిపడ్డారు. మార్కెట్ సెస్ చెల్లింపులు లేకుండా చేయడమంటే కార్పొరేట్ కంపెనీలకు లబ్ధి చేకూర్చడమేనని వడ్డే విమర్శించారు. ఈ బిల్లులు బ్రోకర్ల వ్యవస్థను

మరింత పెంచి పోషించడమే అవుతుందన్నారు. రైతుకు మద్దతు ధర, రక్షణ గురించి బిల్లులో ప్రస్తావనే లేదన్నారు. అఖిలభారత కిసాన్‌సభ జాతీయ ఉపాధ్యక్షులు రావుల వెంకయ్య మాట్లాడుతూ మోడీ సర్కారు తెచ్చిన బిల్లులు రైతు వ్యతిరేకమైనవని విమర్శించారు. ఇవి భవిష్యత్తులో రైతుల పాలిట గొడ్డలిపెట్టుగా మారబోతు న్నాయన్నారు. పౌర సరఫరా వ్యవస్థను నిర్వర్యం చేయటానికి మార్కెటింగ్ కమిటీలు, వ్యవస్థలను రద్దు చేసేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. రాష్ట్రంలో సన్న, చిన్నకారు రైతులు 70శాతం ఉన్నారని, వారు తమ పంటలను ఇతర రాష్ట్రాలలో అమ్ముకోలేరని, ఇది తెలిసి కూడా కేంద్ర ప్రభుత్వం రైతులు తమ పంటను ఎక్కడైనా అమ్ముకోవచ్చని చెప్పడం దుర్మార్గమని అన్నారు. రిలయన్స్, వాల్‌మార్ట్, డి మార్ట్ వంటి కార్పొరేట్ సంస్థలకు లాభాలు ఆర్జించి పెట్టేందుకు ఈ బిల్లుల ద్వారా కేంద్రం మార్గం సుగమం చేసిందన్నారు. ఏపీ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.కేశవరావు మాట్లాడుతూ దేశాన్ని ప్రధాని మోడీ కార్పొరేట్లకు తాకట్టు పెడుతున్నారన్నారు. రైతులు పండించిన పంటను దేశంలో ఎక్కడైనా అమ్ముకోవచ్చని కేంద్రం చెబుతోందని, సన్న,చిన్నకారు రైతులు ఇతరచోట్ల విక్రయించటం సాధ్యమవుతుందా అని ప్రశ్నించారు. ఇకపేళ అక్కడ విక్రయించిటానికి ప్రయత్నించినా అక్కడ ధరలో వ్యత్యాసం ఉంటే ప్రశ్నించే అవకాశం రైతుకు లేదన్నారు. సమాపేశంలో రైతుసంఘం కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి మలినీడి యలమందరావు, కాంగ్రెస్ నగర అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

